# సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్



గాంధీనగర్ కాలనీలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని మహిళను అభ్యర్థిస్తున్న మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, సునరితారెడ్డి దంపతులు



ఐఎస్ సదన్ డివిజన్‌లోని సింగరేణి కాలనీలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి

మలక్‌పేట, నవంబర్ 28 : ప్రజా సంక్షేమంలో తెలంగాణ ముందంజలో ఉందని, అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకుంటే అన్నివిధాల ప్రయోజనం కలుగుతుందని బీఆర్‌ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం వందకు పైగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలను ఆదరించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చివరిరోజు మంగళవారం ఎస్‌బీహెచ్ కాలనీ, ప్రతాప్‌నగర్, గాంధీనగర్ కాలనీల్లో ఆయన ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, స్వాతిరెడ్డి, నాయకులు పొట్టేలు నవీన్ యాదవ్, శంకర్ యాదవ్, సుధాకర్ గుప్తా, ప్రభు, రాజేశ్, పవన్, పొద్దటూరి ప్రవీణ్, నాగరాజు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచార ర్యాలీకి విశేష స్పందన

సైదాబాద్, నవంబర్ 28 : బీఆర్‌ఎస్ యాకుత్‌పుర ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీకి విశేష స్పందన లభించింది. జై తెలంగాణ... జైజై కేసీఆర్ అంటూ సాగిన ర్యాలీకి ప్రజలందరూ బ్రహ్మరథం పట్టారు. తమ ఓట్లన్నీ కారు గుర్తు వేసి అత్యధిక మైజార్టీతో గెలిపిస్తామంటూ విక్టరీ సింబల్‌ను చూపించి తమ అభిమానాన్ని చాట్టుకున్నారు. హ్యాట్రిక్ విజయంతో మరోసారి కేసీఆర్ సీఎం కావటం ఖాయమంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఐఎస్ సదన్, ఈదీబజార్, భవాని నగర్, కుర్మగూడ, సంతోష్ నగర్,డబీర్‌పుర, రైయిన్ బజార్, గౌలిపుర డివిజన్ల ప్రాంతాల్లో నిర్వహించిన బైక్ ర్యాలీ ఊహించని విధంగా బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొని జయప్రదం చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి ఓపెన్ టాప్ జీపుపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ, విక్టరీ సింబల్ చూపిస్తూ చంపాపేట సామ సరస్వతీనగర్ గార్డెన్ నుంచి మొదలైన బైక్ ర్యాలీ చంపాపేట ప్రధాన రాహదారి, సంతోష్‌నగర్ చౌరస్తా, ఐఎస్ సదన్, సైదాబాద్ రహదారి, కుర్మగూడ, మాదన్నపేట, సంతోష్‌నగర్ కాలనీ, ఈదీ బజార్, రైయిన్‌బజార్, డబీర్‌పుర, భవానినగర్, దోబీఘాట్, వినయ్‌నగర్ కాలనీ, మాదన్నపేట మండి, సింగరేణి కాలనీ, చింతల్, ఖాజాబాగ్, సరస్వతీనగర్, విష్ణుపురికాలనీ, ప్రెస్‌కాలనీ, బాలాజీనగర్ కాలనీ, శంకేశ్వరబజార్, లక్ష్మినగర్, వినయ్‌నగర్ కాలనీలతోపాటు అనేక కాలనీల్లో, బస్తీల మీదుగా నిర్వహించిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది.

### హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ : సామ సుందర్ రెడ్డి

పథకాలను పొందిన వారంతా బీఆర్‌ఎస్‌కి ఓటు వేసి గెలిపించటం ఖాయమని యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించిందని, దీన్ని చూస్తుంటేనే తన విజయం, సీఎం కేసీఆర్ విజయం సాధ్యమైన్నట్లుగా స్పష్టంగా కన్పిస్తుందన్నారు. హ్యాట్రిక్ విజయంతో మళ్లీ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే సత్తా కలిగిన నాయకుడు కేసీఆర్ సీఎం కాబోతున్నారని జోస్యం చెప్పారు. ర్యాలీలో ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, కార్తిక్, శ్రీను, శివ పాల్గొన్నారు.



మూసారాంబాగ్ డివిజన్.. ప్రతాప్‌నగర్ కాలనీలో ఓటేయాలని దుకాణ యాజమానిని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి



ర్యాలీలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి

## ఆదుకునేందుకే 'రైతు బంధు'



రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ 'రైతు బంధు' తీసుకొచ్చారని బీఆర్‌ఎస్ మాజీ కార్యదర్శి మునావర్ ఖాన్ అన్నారు. రైతు బంధు దక్కకుండా కాంగ్రెస్ కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజలు ఆలోచించి సీఎం కేసీఆర్‌ను గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. సమావేశంలో మహ్మద్ నదీం, మోహన్ నాయక్, చంద్రబాన్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి ఉన్నారు. **- చాదర్‌ఘాట్, నవంబర్ 28**

#### జాతీయస్థాయి పోటీల్లో

## సిప్ అబాకస్ విద్యార్థులకు పతకాలు



జాతీయస్థాయి అబాకస్ పోటీల్లో దిల్‌సుఖ్‌నగర్ సిప్ అబాకస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన 20వ జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో దేశ వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 4700 మంది విద్యార్థులు పాల్గొనగా, దిల్‌సుఖ్‌నగర్ సిప్ అబాకస్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. వారిని మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సన్మానించారు. **- మలక్‌పేట, నవంబర్ 28**

## ఉపాధి కల్పించేందుకు ఐటీ టవర్లు

మలక్‌పేట, నవంబర్ 28 : యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.వేయి కోట్లతో మలక్‌పేటలో ఐటీ టవర్స్‌ను ఏర్పాటు చేస్తామని, మరోసారి అవకాశం కల్పిస్తే హైటెక్ సిటీగా తీర్చిదిద్దుతానని ఎంఐఎం మలక్‌పేట అభ్యర్థి అహ్మద్ బలాల అన్నారు. ఐటీ టవర్స్‌తో రాబోయే ఐదేండ్లలో 30 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో చివరి రోజు మంగళవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని ఎంఐఎం కార్యాలయం నుంచి డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీతో కలిసి రేస్‌కోర్స్ రోడ్, పానీకా ట్యాంక్, పాపయ్య బస్తీ, వాహెద్ నగర్, అఫ్జల్‌నగర్, ఫల్ఫలా మసీదు, సాద్ యే మసీదు వీధి, మహరాజ హోటల్, తీగలగూడ, అక్కడినుంచి హౌసింగ్‌బోర్డు కాలనీ, దోబీగల్లీ, శంకర్‌నగర్, పద్మానగర్, మున్సిఫల్ కాలనీ మీదుగా నల్లగొండ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, కాలనీవాసులు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బైక్ రాలీలో ఎంఐఎం మలక్‌పేట అభ్యర్థి అహ్మద్ బలాల, డివిజన్ అధ్యక్షుడు షఫీ



మలక్‌పేట మజ్లిస్ ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్ బిన్ బలాల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. సైదాబాద్, అక్బర్‌బాగ్, అజంపుర, చావునీ, పాత మలక్‌పేట, మూసారాంబాగ్ డివిజన్ల పరిధిలో కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గాలిపటం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలో యువ నాయకులు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ పరిధిలో మహిళలు మజ్లిస్‌కు మద్దతుగా సుమంత్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. **- సైదాబాద్, నవంబర్ 28**



ఎల్బీనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్



## పూలే ఆశయాలకు అనుగుణంగా పయనించాలి

మన్సూరాబాద్, నవంబర్ 28: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ వేర్వేరుగా హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు రాములు, శనిగారపు స్వామి, మేడిగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్, బార్, కల్లు దుకాణాలు మూసివేత

- అక్రమ మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా
- నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎ.చంద్రయ్య

హయత్‌నగర్, నవంబర్ 28: 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈనెల 30న జరిగే పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్‌కు 48 గంటల ముందుగా తెలంగాణలోని అన్ని వైన్ షాపులు, బార్ షాపులు, కల్లు దుకాణాలను మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి గురువారం సాయంత్రం 5 గంటల వరకు మూసివేయిస్తున్నామని రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎ.రామచంద్రయ్య తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ సర్కిల్, హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వైన్ షాపులు, బార్ షాపులను సరూర్‌నగర్ ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ టి.రవీందర్‌రావు, హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్‌గౌడ్‌తో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక బృందాలతో కల్లు, మద్యం ప్రజల్లోకి వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్‌శాఖ, అదనపు బలగాలు, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టి ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, రాపిడ్ యాక్షన్ బృందాలతో తాత్కాలికంగా ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులు అందగానే అక్రమ మద్యం తరలింపుపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరుపుకొనేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.



ఆలిండియా చైల్డ్ లేబర్ అడ్వయిజరీ బోర్డు మాజీ సభ్యుడు, బీఆర్‌ఎస్ వ్యవస్థాపక సభ్యుడు పీచర వెంకటేశ్వర్‌రావు మరణం పట్ల చింతిస్తూ వివేకానందనగర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, బబ్బూరి ఆనంద్ గౌడ్, జక్కల శ్రీశైలం యాదవ్, గండి సన్నీయాదవ్, నాయకులు ఐలేని నర్సింహారావు, అశోక్ గౌడ్, మల్లికారెడ్డి, శైలజ, విజయలక్ష్మి, వేణు, విక్రాంత్ గౌడ్, సుమ్మ రాములు, తిరుపతి, నాగిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు. *– ఎల్బీనగర్, నవంబర్ 28*